## TELUGU, A.P (007)

## MARKING SCHEME

### విభాగం–ఎ

1) క్రింది గద్యాంశము చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి: 5×2=10 మా॥

(1) రాణివాస ప్రవేశాన్ని కట్టుదిట్టం చేయడానికి కారకుడు

జ) ఆ (గోరంభుడు)

(2) రాణి వాస ప్రవేశాన్ని కట్టుదిట్టం చేసిందెవరు?

జ) ఇ (రాజు)

(3) దంతిలునకు గుణపాఠం చెప్పడానికి గల కారణం

జ) అ (గోరంభుని వెలి వేయడం)

(4) దంతిలుడు గోరంభునకు సత్కారం చేయడానికి గల కారణం

జ) అ (తిరిగి రాణివాస ప్రవేశం పొందడం కోసం)

(5) దంతిలుడు ఖరీదైన వస్త్రాలను, బహుమతులను యిచ్చి ఎవరిని సత్కరించాడు?

జ) అ (గోరంభుడు)

### విభాగం – బి

2) క్రింద సూచించిన విధంగా, పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి: 5మా॥

ప్రాంతం పేరు – తేది ½ మా, సంభోదన – ½ మా, చిరునామా – ½ మా, సంతకం – ½ మా

విషయానుగుణంగా రాస్తే – 2 మా

వాక్య నిర్మాణం, అక్షర దోషాలు లేకుండా రాస్తే – 1 మా (మొత్తం–5 మార్కులు)

ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం, ఇళ్ళు, గొడ్డు గోదా నష్టపోవటం వలన నష్టపరిహారాన్ని, అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రికి లేఖ.

3) ఈ క్రింది వానిలో ఏదైనా ఒక అంశాన్ని గురించి సుమారు (200) రెండు వందల పదాల్లో వ్యాసం వ్రాయండి: 8 మా॥

శీర్షికా ప్రకటన (ఉపోద్ఘాతం) – 2 మా(ప్రత్యేకముగా హెడ్డింగ్ పెట్టకపోయిన ఫర్వాలేదు)

విషయ విశ్లేషణ – 2 మా

ఉపసంహారము –1 మా

వాక్య నిర్మాణం, అక్షర దోషాలు లేకుండా రాస్తే – 1 మా (మొత్తం–8మార్కులు)

### విభాగం–సి

4) ఈ కింది పద్యపాదానికి గణవిభజన చేసి క్రింది ప్రశ్నలకు సరైన సమాధానములను గుర్తించండి: 4 మా॥

శ్రీయనగౌరినాబరగు బెల్వకు చిత్తము పల్లవింపగా

(ఎ) పై పద్య పాదం ఏ ఛందానికి సంబంధించింది?

అ) ఉత్పలమాల

(బి) ఈ పద్యంలో గల 'భ' గణాలు ఎన్ని?

ఆ) 3

(సి) ఈ పద్యపాదంలోని ఆరవ గణం

(ఈ) ర గణం

(డి) ఈ పద్య పాదంలో గల గణాల సంఖ్య

(ఇ) 7

5) క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరిఅయినది ఎన్నుకొని వ్రాయండి: 2 మా॥

(ఎ) విశేషాన్ని సామాన్యంలో గాని సామాన్యాన్ని విశేషంతో గాని సమర్థించడం

(అ) అర్థాంతరన్యాసాలంకారం

(బి) శ్లేషాలంకారానికి ఉదాహరణ → <u>ఇది 'ఔట్ ఆఫ్ సిలబస్' కావున మార్కు ఇవ్వవలెను.</u>

(అ) మిమ్ముమాధవుడు రక్షించుగాక

6) క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా సరైన సమాధానాలను గుర్తించి వ్రాయండి: 4 మా॥

(ఎ) వాఙ్మయం అనే పదాన్ని విడదీయగా → <u>ఇది 'ఔట్ ఆఫ్ సిలబస్' కావున మార్కు ఇవ్వవలెను.</u>

(అ) (వాక్+మయం)

(బి) యణాదేశ సంధికి ఉదాహరణ → <u>ఇది 'ఔట్ ఆఫ్ సిలబస్' కావున మార్కు ఇవ్వవలెను.</u>

(అ) (ప్రత్యక్షం)

(సి)' ఆమ్రేడితం పరమైనపుడు విభక్తిలో పంబహుళం' ఈ సూత్రానికి ఉదాహరణ→ <u>స్పష్టత లేదు, మార్కు ఇవ్వవలెను</u>

(డి) త్రికాలు అనగా

(అ) (ఆ,ఈ,ఏ అనే సర్వనామాలు)

7) కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరైన దానిని ఎన్నుకొనిరాయండి: 2 మా॥

(ఎ) కర్మధారయ సమాసంలోని మొదటి పదం సంఖ్యా వాచక విశేషణంగా ఉంటే అది

(ఇ) ద్విగు సమాసం

(బి) 'దొంగ భయం' అనేది ఏ సమాసానికి ఉదాహరణ:→ <u>ఇది 'ఔట్ ఆఫ్ సిలబస్' కావున మార్కు ఇవ్వవలెను.</u>

(ఆ) పంచమీ తత్పురుష సమాసం

**8) కింది జాతీయాల్లో రెండింటికి అర్ధం రాసి సొంతవాక్యంలో ప్రయోగించండి: 2×2=4 మా॥**

అర్ధానికి – 1 మా, వాక్య ప్రయోగం సరిగ్గా ఉన్నచో – 1 మా
అర్ధం కొంచెం అనుబంధం గా వుంటే మార్కు

(అ) గుండెలు బరువెక్కడం– బాధ తో గుండె నిండి యుండడం

(ఆ) నీరుకారిపోవడం – నిరుత్సాహ పడు

(ఇ) కనువిప్పు – జ్ఞానోదయం కలుగు

(ఈ) చెప్పులో రాయి – చికాకు కలిగించేది, ఇబ్బంది కరం

**9) క్రింది వాటిల్లో రెండు సామెతలకు అర్థాలు వ్రాయండి: 2 మా ॥**

(అ) అత్తకొట్టిన కుండ అడుగోటికుండ కోడలు కొట్టిన కుండ కొత్తకుండ
తాను చేసింది ఒప్పు, అదే పని ఇతరులు చేస్తే తప్పు

(ఆ) హనుమంతుని ముందు కుప్పిగంతులు
అనుభవం ఉన్నవారి ముందు ఏమీ తెలియని వారి ప్రదర్శన

(ఇ) చల్లకువచ్చి ముంతదాచినట్లు
మొహమాటం / అసలు విషయాన్ని దాచిపెట్టే ప్రయత్నం

(ఈ) బోడిగుండుపై తాటికాయ పడ్డట్లు
కష్టం పై కష్టం

**10) కింది పదాలకు దిగువ ఇచ్చిన వాటిలో సరైన పర్యాయపదాలను ఎన్నుకొని రాయండి: 2 మా ॥**

(ఎ) ఆదేశం

(అ) ఉత్తరువు, నిర్దేశం

(బి) చక్షువు

(ఆ) నేత్రము, నయనము

<u>విభాగం – డి</u>

**11) క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి: 4 మా ॥**

(అ) కొత్త పరిచయాలు కలిగే కొద్ది పాతపరిచయాలు అడుగునపడిపోతూ ఉంటాయి.
కవి బోయి భీమన్న పల్లెలోని జానపదుని గూర్చి వ్రాస్తూ వారి స్థితి గతులు, చదువుకోలేక పోవడానికి కారణాలు, మానవ మరియు ప్రపంచ స్వభావం, పరిచయాలు, కాలం జరిగిపోయే కొలదీ స్నేహాలు

పాతబడిపోతున్నాయన్న విషయాన్ని మరియు వాచకం నుండీ మరికొన్ని సంగతులు రాస్తే మార్కులు ఇవ్వవచ్చు.

(ఆ) దానిమెడ ప్రాంతం సూర్యకాంతిలో ఇంద్రధనుస్సు వర్ణాల గొలుసులా శోభిల్లసాగింది.

చిత్రగ్రీవం ఈకల రంగు మారడం, ఆకట్టుకోలేని బూడిద రంగు, ముఖ్యంగా దాని మెడ ప్రాంతం విచిత్ర వర్ణ భరితం, ఇంద్రధనస్సులోని రంగుల వలయంలా వుండడం, విషయం వాచకానికి అనుబంధంగా రాస్తే మార్కులు ఇవ్వవలెను.

సరి అయిన జవాబు వ్రాసి, ఈ అంశాలతో పాటు మరికొన్ని విషయాలు పాఠం నుండి గ్రహించి వ్రాసినచో 3 మార్కులు, భాష వాక్య నిర్మాణం–½ మా, అక్షర దోషాలు లేకుండా వుంటే ½ మార్కు ఇవ్వవచ్చు.

12) క్రింది ప్రశ్నల్లో ఒక ప్రశ్నకు క్లుప్తంగా సమాధానం రాయండి: 2మా॥

(అ) అమరావతి సాంస్కృతిక వైభవాన్ని సంక్షిప్తీకరించి రాయండి

పవిత్ర ప్రదేశం, గౌతమ బుద్ధుడు, దలైలామా వంటి మహాత్ములు తిరిగిన నేల, విశ్వవిద్యాకేంద్రం, బౌద్ధ, జైన మతాలు విలసిల్లిన ప్రదేశం, ఇత్యాది విషయాలు.

(ఆ) శిశువుల పెంపకంలో పక్షులకు మానవులకు మధ్యగల సామ్యాలను తెలియజేయండి.

గుడ్లను పొదగడం, వాటి ఆలనా పాలనా, పోషణ, మెత్తటి ఆహారం ఇవ్వడం, శిక్షణ, ధైర్యాన్ని ఇవ్వటం, ప్రోత్సాహించడం, ఇత్యాది విషయాలు

విషయానికి 2 మార్కులు, (ప్రతి పాయింట్ కి ½ చొప్పున, 4 పాయింట్లు)

13) క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వాఖ్యలు వ్రాయండి: 2×3=6మా॥

కవి పరిచయం–1 మా, కవి పేరు , పాఠం పేరు, దేనిని నుండి గ్రహింపబడినది

సందర్భం – 1 మా, అర్ధం – 1మా (ఇచ్చిన అంశానికి కరెక్టుగా అర్ధం వుండాలి)

(అ) శిల్పులు దీర్ఘచదరపు శిలాఫలకాల మీద తథాగతుని జీవిత ఘట్టాలను చక్కగా చెక్కారు.

పరిచయం– ఈ వాక్యం **'అమరావతి'** అనే పాఠంలోనిది.

సందర్భం – అమరావతి శిల్పకళా (ప్రాశస్త్యాన్ని) వివరించే సందర్భంలోనిది

భావం – అమరావతిలోని శిల్పుల వారి శిల్పకళా నైపుణ్యం ప్రదర్శిస్తూ, బుద్ధునిజీవిత ఘట్టాలను చక్కగా/అద్భుతంగా చెక్కారని (అర్ధం/భావం)

(ఆ) దుకాణం మీదికి తీసుకుపెళ్ళి మార్చాలి.

పరిచయం– ఈ వాక్యం **బోయి భీమన్న రచించిన జానపదునిజాబు** అనే పాఠంలోనిది.

సందర్భం – పల్లెటూరులో ఉన్న విద్యార్ధి తన మిత్రునికి లేఖ వ్రాద్దామని అనుకుంటాడు. ఇంతలో అతని చెల్లెలు ఒక్క లెక్క చెప్పమని అడుగుతుంది. అది అణాల లెక్క. ఈ సందర్భంలో తమ్ముడు అన్న మాటలివి.

భావం – రూపాయిని అణాలుగా మార్చాలంటే దుకాణం మీదికి తీసుకుని పెళ్ళి మార్చాలని తమ్ముడు కొంటెగా చెప్పాడు.

(ఇ) ప్రతివాళ్ళూ ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని

ప్రతివాళ్ళూ ప్రయత్నించారు చరిత్రను మార్చడానికి

పరిచయం– ఈ వాక్యం **ఓల్గా, వసంత కన్నాభిరామన్, కల్పన కన్నాభిరాన్– సంపాదకత్వంలో వెలువడిన 'మా ప్రయత్నం'** అనే పాఠంలోనిది.

సందర్భం – 'మహిళావరణం' అనే పుస్తకాన్ని / గ్రంధాన్ని రూపొందించే క్రమంలో సంపాదకులు అనేక రంగాలలో  ప్రగతి సాధించిన చాలా మంది స్త్రీలను కలిశారు.  ఆ విషయాలను తెలియజేస్తున్న సందర్భంలోనిది.

భావం – చరిత్ర నిర్మాణంలో స్త్రీలకు జరిగిన అన్యాయాలను ప్రతివారూ ప్రశ్నించారని అర్ధం.

(ఈ) అలా ఆ నిరాశా భరితమైన నాటకం ఓ పావుగంట దాకా కొనసాగింది

పరిచయం– ఈ వాక్యం **'ధనగోపాల్ ముఖర్జీ** వ్రాసిన **'చిత్రగ్రీవం–ఓ పావురం కథ'** నుండి గ్రహింపబడిన **చిత్రగ్రీవం** అనే పాఠంలోనిది.

సందర్భం – చిత్రగ్రీవాన్ని పిట్టగోడ మీద వదిలే శాడు, అది కిందకి గింజలు తింటానికి వస్తుందేమో, తిని పొమ్మని రచయిత వివరించే సందర్భంలోనిది

భావం – ఆహారం తినడానికి తచ్చాడుతూ ఎట్టకేలకు పావుగంట తరువాత కిందకి వచ్చిందని భావము.

**14) క్రింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్ధం రాయండి:** **1×7=7మా॥**

పద విఛ్చేదం – 1 మా, ప్రతి పదానికి అర్ధము – 4 మా, భావము – 1 మా,
క్రియా పదం తో పూర్తి చేయాలి – 1 మా

(అ) స్థిర తర __________________________కొఱంత భాస్కరా

భాస్కరా = ఓ సూర్యదేవా;  స్థిరతర = స్థిరమైన, ధర్మవర్తనన్=ధర్మప్రవర్తనతో; ప్రసిద్ధికిన్=ప్రసిద్ధికి, ఎక్కినవానిన్=పొందినవానికి; ఒక్క= ఎవరో ఒక; ముష్కరుడు = దుర్మార్గుడు;  అతినీచవాక్యములన్ = నీచపుమాటలతో; కాదు అని = నిందిస్తూ; పల్కినన్ = మాట్లాడినా; ఆ+ఎడన్= ఆ మాటలతో; ఆ మహాత్ముడు=వారి గొప్పదనాన్ని; అకుంఠిత = ఎడతెగని; పూర్ణ= నిండైన; సుధా పయోధిలో = మహా సముద్రం పైన;  అరుగుచున్ = ఎగురుతూ; కాకి = కాకి;  రెట్ట+ఇడిన+అంచున=రెట్ట వేసినంతమాత్రాన; ఏమి కొఱత = దాని గొప్పదనానికి ఏమి లోటు కలుగుతుంది; కొఱత వహింపుడు = కొంచమైన తగ్గడు.

(ఆ) అనవురు __________________ నపారములైన యభీప్సితాన్నముల్

అనవుడున్=వేదవ్యాసుడు ఆధారముగా పలికిన తరువాత, కమల+ఆనన=పద్మముఖియైన ఆ ముత్తైదువ; అల్ల=నవి; ఇట్లు=ఈ విధముగా; అనున్=పలికినది; ఓ మునివర=ఓ ముని శ్రేష్ఠుడా, లెస్స +గాక= మంచి జరుగుగాక; నీవు=నీవు; శిష్య –ఛాత్రుల గుణమున్= సమూహాన్ని, కొని= తీసుకుని; చయ్యనన్=వెంటనే; రమ్ము=రావలయును; విశ్వనాథుని= విశ్వేశ్వరుని యొక్క; కృప పేర్మిన్=కరుణ చేత; ఎందరు+అతిధుల్=ఎంతమంది అతిధులు వచ్చినన్; చను+తెంచినన్=వచ్చినప్పటికి; కామధేనువున్=కోరిన వస్తువులను; పని+కొను+నట్లు= వశ పరచుకొనిన విధముగా; అపారములు+ఐన= అంతులేని; అభి+ఈప్సిత+అన్నముల్=కోరిన పదార్ధములను పెట్టుదున్=వడ్డింతును.

15) క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు వ్రాయుము: 4X1=4మా॥

సరి అయిన జవాబు వ్రాసి, ఈ అంశాలతో పాటు మరికొన్ని విషయాలు పాఠం నుండి గ్రహించి వ్రాసినచో 3 మార్కులు, భాష వాక్య నిర్మాణం–½ మా, అక్షర దోషాలు లేకుండా వుంటే ½ మార్కు ఇవ్వవచ్చు.

(అ) ఎఱ్ఱన రచనశైలిని వ్యక్తీకరించండి

ఎఱ్ఱన వర్ణనలకు ఆద్యుడు. పెన్నెల పాఠంలోని ఎఱ్ఱన వర్ణనలు మనోహరంగా వుంటాయి. సూర్యాస్తమయమ్, చీకటి, నిండు పెన్నెల మొదలగు అంశాలు, ప్రకృతి దృశ్యాలు మనోహరంగా వర్ణించాడు.అం దుకనే ఎఱ్ఱన రచనా శైలి తరువాత కవులకు ఆదర్శప్రాయమైనది. (సారాంశము)

(ఆ) సజ్జనలక్షనాలను పేర్కొనండి

ప్రియముగా మాట్లాడుట, అన్ని నిజాలే మాట్లాడుట, మంచి లక్షణాలు, వినయ విధేయతలు కలిగి వుండుట.. ఇత్యాది మంచి లక్షణాలు

16) క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వాఖ్యలు వ్రాయండి:

కవి పరిచయం–1 మా, కవి పేరు , పాఠం పేరు, దేనిని నుండి గ్రహింపబడినది

సందర్భం – 1 మా, అర్ధం – 1మా (ఇచ్చిన అంశానికి కరెక్టుగా అర్ధం వుండాలి)

(అ) హైందవ భూమి నీపగిది దుశ్చారిత్రముల్ సాగునే

కవి పరిచయం– ఈ వాక్యం **డా. గడియారం వెంకట శేషశాస్త్రి, శివభారతం నుండి మాతృభావన** అనే పాఠంలోనిది.

సందర్భం – అగ్నిజ్వాలల వంటి పతివ్రతల పట్ల అపకారం చేసేవారు తమ సంపదలు కోల్పోయి, వంశం నశిస్తుందని, రావణాసురుడు పతనమైన విషయం, ఇత్యాది అంశాలు.

భావం – భారతభూమి పై ఇటువంటి దుశ్చర్యలు సాగవని అర్ధం.

(ఆ) కరవటంబన జగదండ ఖండమమరె

కవి పరిచయం– నృసింహ పురాణంలోనుండి కవి 'ఎఱ్ఱన'పెన్నెల అనే పాఠంలోనిది.

సందర్భం – దట్టమైన చీకటి కారణంగా దిక్కులు, భూమి, ఆకాశం ఒకదానిలో ఒకటి కలిసిపోయాయని కవి వర్ణించిన సందర్భం

భావం – లోకమంతా కాటుక నింపిన భరిణెలాగా నల్లగా కనిపించిందని భావం

(ఇ) మంత్రాలతో చింతకాయలు రాలనప్పుడు పద్య సంత్రాసంతో చింతలు పారిపోతాయా

కవి పరిచయం– కవితా సంపుటి నుండి గ్రహింపబడిన 'విద్వాన్ విశ్వం' రచించిన మాణిక్యవీణ అను పాఠం లోనిది.

సందర్భం – మంత్రాలతో చింతకాయలు రాలనట్టే, పద్యం ధాటికి చింతలు దూరంకావు కార్యాచరణ, నిబద్ధత, అంకితభావం తో సమస్యలు పరిష్కారం అవుతాయని తెలుపు అంశం, ఇత్యాది అంశాలు.

భావం – మంత్రాలకు చింతకాయలు రాలవని మనకి తెలిసిన విషయమే, అలాగే పద్యం ధాటికి బాధలు (కష్టాలు) తొలగి పోవని అర్దం.

(ఈ) బంతి సాగించే భుక్తిశాలాంతరమున

కవి పరిచయం– ఈ వాక్యం **శ్రీ నాథుడు రచించిన కాశీ ఖండం ఏడవ అశ్వాసం భిక్ష** అనే పాఠంలోనిది.

సందర్భం – వ్యాసుడు తన శిష్యులతో కలసి భోజనానికి వెళుతుండగా పావుకోళ్ళు, గొడుగు, ధ్వనులు విని ఆ ఇల్లాలు వారికెదురెళ్ళి ఆహ్వానించిందని అర్ధము.

భావం – శిష్యులతో వ్యాసుడు భోజనశాలలో కూర్చున్నాడు. అప్పుడు ఆ ఇంటి ఇల్లాలు వారికి వడ్డన సాగించింది అని అర్థము.

17) క్రింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానములు రాయండి 2×4=8 మా॥

వాచకానికి అనుబంధంగా వున్నచో – 3 మా, వాక్య నిర్మాణం,భాష, భావ వ్యక్తీకరణ, అక్షర దో షాలు లేనిచో 1 మార్కు ఇవ్వవలెను.

(అ) శ్రీ రాముని పరిపాలనా విధానాన్ని విశ్లేషించండి.

శ్రీ రామ పట్టాభిషేకం, యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించటం, ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకోవటం, ఎలాంటి ఈతి బాధలు లేకుండా ప్రజలంతా ధర్మబద్ధంగా నడుచుకోవటం, అలా శ్రీ రాముడు, పదకొండు వేల సంవత్సరాలు ప్రజారంజకంగా పరిపాలించాడు లాంటి విషయాలు మరికొన్ని వ్రాయాలి. 'శ్రీ రామరాజ్యం' అన్న మాట ఆదర్శంగా.

(ఆ) 'సీతాపహరణ' ఎలా జరిగిందో వివరించండి

శూర్పణఖ పరాభవం, ఖర దూషణాదుల సంహారం, 14 వేల మంది రాక్షసులను చంపడం, మారీచుడు బంగారు లేడిగా మారడం, సీత లేడిగా కావాలని కోరడం, లక్ష్మణుని కాపలా వుంచి రాముడు వెళ్ళడం, బాణం తగిలిన మాయలేడి'హా లక్ష్మణా, హా సీతా' అనడం, లక్ష్మణుడు వెళ్ళడం,ఇంతలో రావణాసురుడు ముని వేషంలో రావడం, సీతాపహరణ, ఇత్యాది విషయములు.

(ఇ) రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి విశదీకరించండి

మానవ జీవితాన్ని సంస్కరించగల కావ్యం–రామాయణం, తల్లిదండ్రుల అనురాగం, భాతృభక్తి, లాలన, వినయంతో ఒదగడం, గురుభక్తి, ధర్మ బలం, జీవ కారుణ్యా భావన, రాముని వంటి ఆదర్శమూర్తి, రామాయణం వంటి ఆదర్శ కావ్యం లేదు. దీనిలో ఒక్కొక్క పాత్ర ఒక్కొక్క సందే శాన్ని తెలుపుతుంది. నైతిక విలువలు పాటిస్తూ నలుగురికి ఆదర్శంగా మానవులు ఎలా జీవించాలో రామాయణం తెలియజేస్తుంది.

(ఈ) కైక, మంథర పాత్రలను తులనాత్మకంగా పరిశీలించండి.

కైక : మహారాణి, పరాక్రమశీలి. శ్రీరాముడంటే ప్రాణతుల్యం, శ్రీ రామ పట్టాభిషేక వార్త విన్న కైకేయి ముందు ఆనందబడ్డా, మంథర చెప్పుడు మాటలతో మనస్సు మార్చుకుంటుంది. చెప్పుడు మాటలు విని పాషాణ హృదయంగా మారిపోయింది. అడగరాని వరాలు అడిగి, దశరథుని మరణానికి, రాముని వనవాసానికి కారణమైనది. భరతుని దృష్టిలో దో షురాలిగా నిలిచింది.

మంథర: రాణి కైక కు అరణపు దాసి. శ్రీ రామ పట్టాభిషేక ప్రయత్నాలను చూసి ఓర్వలేకపోయింది. ఆ వార్త కైకకు చెప్పి రాముడు రాజైతే భరతుడు సేవకుడు అవుతాడని, నువ్వు దాసివి అవుతావని నూరి పోసింది. పాల కుండ లాంటి కైక మనసు చెడగొట్టిన దుష్టురాలిగా నిలచింది. చెప్పుడు మాటలు ఎంత పని చేస్తాయో అన్న దానికి నిదర్శనం గా నిలచింది.